ముగిసిన మద్యం షాపుల లాటరీ

అత్యంత పారదర్శకంగా నిర్వహణ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది, అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోడవరంలో పది, చింతూరులో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయని, ఐతే ఈ రోజు స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అన్ రిజర్వ్ కేటగిరీ లెకపొయినప్పటకీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు

సురక్షిత జిల్లా - భయాందోళనలు వద్దు
కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పాడేరు ఒక సురక్షిత ప్రాంతమని, భయాందోళనలు లేకుండా మెడికల్ విద్యార్థులు విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నుండి ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభం సందర్భంగా మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ లాంచనంగా ప్రారంభించి హాజరైన విధ్యార్థులతో సమావేశమయ్యారు. ఈ ఏడాది నుండే పాడేరు వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభించాలని 50 మందికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కల్పించడం జరిగింది. కాగా 42 మంది విద్యార్థులు ప్రవేశం పొంది కళాశాలకు హాజరయ్యారు. వారితో పాటు వారి తల్లిదండ్రులను కూడా కళాశాలకు ఆహ్వానించిన కళాశాల యాజమాన్యం వారందిరితో సమావేశం ఏర్పాటుచేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది నుండి మెడికల్ తరగతులు నిర్వహించాలన్న పట్టుదలతో ముఖ్యమంత్రి ఆదేశాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా ఇంజినీరింగ్ అధికారులు అత్యంత కృషి చేసి మెడికల్ కళాశాలతో పాటు అనాటమీ, ఫిజియాలజి, బయో-కెమిస్ట్రీ ల్యాబులు, తదితరాలు పూర్తిచేసి అందివ్వడం గొప్ప విషయమని కొనియాడారు. అదేవిధంగా కొంత మంది తల్లిదండ్రులు పాడేరు అంటే వెనుకడుగు వేస్తున్నారని, ఎటువంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణంలో వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు అని కలెక్టర్ పేర్కొన్నారు. 15 ఏళ్ళ క్రితం తీవ్రవాద ప్రభావం ఉండేదని, ప్రస్తుతం తీవ్రవాదుల నుండి ఎటువంటి చర్యలు లేవని తెలిపారు. చాలామంది దీనిని రిమోట్ ఏరియా అనుకుంటారని, కానీ రెండు గంటలలో విశాఖపట్నం చేరుకొని ఎక్కడికైనా వెళ్ళగలమని వివరించారు. జిల్లాలో సుమారు 1100 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించే పనులు జరుగుతున్నాయని, త్వరలో అవి పూర్తీ చేస్తామని చెప్పారు. అత్యంత ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు ఎటువంటి భయాందోళ నలు గురికాకుండా వైద్య విద్యను అభ్యసించాలని కోరారు. అన్ని రకాలుగా రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. మరో రెండు మూడు నెలలలో అన్ని సౌఖర్యాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, ఆటస్థలం కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇక్కడ చదువుకున్న వారికి అవుట్ పేషంట్లు, ఇన్ పేషంట్లు అందుబాటులో ఉంటారని, ఇక్కడ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సికిల్సెల్ అనీమియా, మలేరియా లాంటి వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు కూడా వస్తాయని, వాటిపై అధ్యయనం చేయడానికి మెడికల్ విద్యార్థులకు అవకాశాలు ఉంటాయని, అదే విధంగా గిరిజన రోగులకు సేవలందించే అవకాశం కలగటం అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఆయా శాఖల విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు విద్యార్థులను స్వంతంగా భావించివారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గిరిజనులు కూడా వారి వారి సంప్రదాయాలతో పాటు ఉన్నత విద్యలను అభ్యసిస్తున్నారని, గిరిజనులు గౌరవప్రదంగా, మంచిగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. సంయుక్త కలెక్టర్ డా. ఎం జే అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ 2010లో వైద్య విద్యను అభ్యసించానని తెలుపుతూ ఆనాటి అనుభవాలను వివరించారు. పాడేరు కళాశాలలో ప్రారంభమైన మొదటి బ్యాచ్ రానున్న బ్యాచ్ లకు ఆదర్శంగా, నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు. వారి తల్లిదండ్రులు గర్వ పడేలా విద్యను పూర్తీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. హేమలత దేవి, మెడికల్ సూపర్ వైజర్ ప్రో విశ్వమిత్ర, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ బి శ్రీనివాస్, ఎపిఎంఎస్ఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ డి.అచ్చుంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గండెంపల్లిలో అంగన్వాడీ భవనంలేక పూరిగుడిసెలో విధులు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని సంకాడ పంచాయతీ గండెంపల్లి గ్రామం లో అంగన్వాడి కేంద్రం భవనం లేక పూరి గుడిసెలోనే అంగన్వాడీ కార్యకర్త విధులు నిర్వహిస్తున్నారు. వర్షకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతు, వర్షపు నీరు కారుతున్నా అక్కడే అంగన్వాడీ కార్యకర్త విధులు నిర్వహిస్తున్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. 0-5 సంవత్సరాల పిల్లలకు కూర్చోబెట్టిలన్న వండిన భోజనం పిల్లలకు పెట్టాలన్న గుడిసెలో ఇబ్బందిగా ఉందన్నారు. ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే గండెం పల్లి గ్రామానికి అంగన్వాడీ కేంద్రానికి కొత్త భవనం మంజూరు చేసి నిర్మాణం చేపట్టేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.రాజారావు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనలు సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పాంగి రాజారావు చెప్పారు. మండలంలోని కితలంగి పంచాయితీ పూలుగుడ గ్రామంలో సందర్శించిన ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధిని కాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న అన్నారు. ముఖ్యంగా పీఎం జీవై ద్వారా ప్రతి ఒక్క అర్హత గల గిరిజనుడికి పక్కా ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. అర్హత గల ప్రతి ఒక్క గిరిజనులు ఆయా ఫలాలను అందిపుచ్చు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు కొర్ర గాసి ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'అసరడ'లో పల్లె పండగ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-జీకే వీధి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు, పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపారు. గూడెం కొత్త వీధి మండలం రింతడ పంచాయతీ పరిధి, అసరాడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఫారం పాండ్, ఉపాధి హామీ పథకం క్రింద సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి చేతుల మీదగా సోమవారం ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత ఆగస్టు 23వ తేదీన గ్రామసభలో గుర్తించినటువంటి ఉపాధి హామీ పనులను, మండలానికి సంబంధించిన 2800 పనులను 20 పనులను గుర్తించడం జరిగిందన్నారు. మంజూరు అయినటువంటి పనులను, 14వ తేదీ నుండి ప్రారంభించి, సంక్రాంతికి పూర్తి చేయాలని లక్ష్యంగా సోమవారం ప్రారంభించారన్నారు. అనంతరం ఎంపీడీవో, ఈవో పి ఆర్ డి, రింతడ సచివాలయం సందర్శించి రికార్డులన్నీ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకట్రావు, కొయ్యం బాలరాజు, సాగిన రంగారావు, నాదేల పండురాజ్, గడుతూరి పరమేశ్వరరావు, ఈవోపీఆర్డిపాపారావు, పంచాయతీ డిడిఓ అరుణకుమార్, కీట్లంగి బాలకృష్ణ, ఏపీవోస్, టీఏలు, సచివాలయం సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకుని పంచాయతీని అభివృద్ధి చేసుకుందాం

ఘనంగా ప్రారంభమైన పల్లె పండగ వారోత్సవాలు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని బలపం పంచాయతీ సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీ పరిధిలోని కోరుకొండ గ్రామంలో సోమవారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పంచాయతీని అన్నివిధాల అభివృద్ధి పరుచుకుందామని పంచాయతీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లకే శివప్రసాద్, ఎంజి ఎన్ఆర్ఈజిఎస్, ఈసీ మధుసూదన్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కొంటా కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది చిరంజీవి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీను, మహిళ పోలీస్ రవణమ్మ, గ్రామ పెద్దలు చిట్టిబాబు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తీరని డోలి కష్టాలు... గిరిజనుడు మృతి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మన్యంలో తీరని డోలి కష్టాలు పింజరకొండ గిరిజనుడి ప్రాణాలు బలికొన్న డోలి మోత ఘటన మరవకముందే మండలంలో మరో సంఘటన చోటు చేసుకుంది మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ నూరుపూడి గ్రామానికి రోడ్డు మార్గం సరిగా లేక వాగుపై కల్వర్టు నిర్వహించ పోవడంతో అంబులెన్స్ వెళ్లి అవకాశం లేకపోవడంతో సోమవారం కేచ్చేల తమ్మి రెడ్డి అనే గిరిజనుడు తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుంటే గ్రామస్తులు సహాయంతో 8 కిలోమీటర్ల దూరం డోలి కట్టి ప్రాణం కాపాడే ప్రయత్నంతో అతి కష్టం మీద సున్నంపాడు తీసుకొచ్చే లోపే నొప్పి భరించలేక గిరిజనుడు ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతాల్లో డోలి కష్టాలని విముక్తి చేయాలని అధికారులు ప్రజా ప్రతినిధుల తగిన చర్యలు తీసుకోవాలని గిరిజన డిమాండ్ చేశారు.

బాలుడి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-జి.మాడుగుల : పంచాయితీ బూసుపల్లి గ్రామానికి చెందిన కవడం లోకేష్ బాబు జి.మాడుగుల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. అనారోగ్యానికి గురై సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు గారు బూసువల్లి గ్రామానికి వెళ్లి లోకేష్ బాబు మృతదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి లోకేష్‌బాబు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి కోరారు. కుమారుడు కోల్పోయి దుఃఖంతో ఉన్న లోకేష్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు ఎంపీటీసీ మత్స్యరాస విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సదుపాయం కల్పించండి

బీసీవై పార్టీ పాడేరు ఇంచార్జి కిల్లో రాజన్ డిమాండ్

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలం గడుతూరి పంచాయితీ నిట్ట మామిడి గ్రామాన్ని సందర్శించారు. మారుమూల ప్రాంతమైన ఈ గ్రామంలో పాలకులు కనీస సదుపాయాలు కల్పించక పోవటం విడ్డూరం సుమారు 40 కుటుంబాలు 60 ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సాదుపాయాలు పొందలేక పోతున్నారు. రోడ్డు సదుపాయం లేనందున పీఎం జన్మన్ పథకం నుండి గృహాలు కోల్పోయామని గ్రామస్థులు వాపోయారు. 30 మంది పిల్లలు ఉన్నప్పటికి పాటశాల లేకపోడం అంగనవాడి, లేకపోవటం వల్ల పిల్లల భవిష్యత్ అందకారంగా ఉంది. డిపో రైస్ కోసం సుమారుగా 10కిలోమీటర్ల దూరం నడిచివెళ్లాలి. రోగులకు డోలిమోతలో మోసుకెళ్ళాలి. తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్డు సౌకార్యం కల్పించాలి. గ్రామస్తులు పాంగి రామూర్తి గెమ్మెలి వెంకట్‌రావు కొర్ర సతీష్, పాంగి సన్యాసిరావు వంతల రాజేష్, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామానికీ రోడ్డు సదుపాయం కల్పించేవరకు పోరాడుతామని, ఉన్నతాదికారులతో మాట్లాడతానని రాజన్ హామీ ఇచ్చారు.

కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా కొత్త మద్యం షాపుల ఎంపిక

తక్షణమే రిటైల్ ఎక్స్ఛేంజ్ టాక్స్‌తోపాటు మద్యం కోసం డబ్బులు చెల్లింపు
ఈనెల 16 నుండి కొత్త మద్యం షాపుల ఆధ్వర్యంలో అమ్మకాలు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలోని 52 మద్యం షాపులకు సోమవారం ఉదయం 8 గంటలకు బైపాస్ రోడ్డులో ఉన్న ఎం.ఏ.నాయుడు ఫంక్షన్ హాల్‌లో కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, సబ్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ, ఉమ్మడి జిల్లాల అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్ర రావు,జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్ల సమక్షంలో లాటరీ ద్వారా డ్రా తీసి షాపులను ఎంపిక చేశారు. ఈనెల ఒకటి నుంచి 11 వరకు జిల్లాలోని పార్వతీపురం, సీతానగరం, పాలకొండ, కురుపాం ,సాలూరు(ఐదు) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ స్టేషన్ల పరిధిలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను నిర్వహించగా, 52 మద్యం షాపులకుగాను 1393 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా నాన్ రిఫండబుల్ క్రింద ప్రభుత్వానికి 27 కోట్ల 86 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. నేడు మద్యం షాపుల డ్రా తరువాత రిటైల్ ఎక్స్ఛేంజ్ టాక్స్ డబ్బులతో పాటు, కొత్త మద్యం షాపులకు సంబంధించి మద్యం కోసం కూడా డబ్బులను యజమానులు చెల్లించే ప్రక్రియను ప్రారంభించారన్నారు. మండల యూనిట్‌గా షాపులు కేటాయింపు జరిగిందన్నారు. కలెక్టర్ సమక్షంలో జరిగిన లాటరీ డ్రాలో మొదటిసారిగా బలిజిపేట మండలంలోని 1 నుండి 5 షాపులకు డ్రా తీసారు. వరుసుగా గోపాలశెట్టి వెంకటరమణ, తెంటు వెంకట అప్పలనాయుడు, కొత్తపల్లి శ్రీరామ మోహనరావు, సుంకరి సాయిరమేష్, పైల నాగభూషణరావులు డ్రాలో ఎంపికయ్యారని తెలిపారు. ఇలా అన్ని మండలాల్లో లాటరీ ద్వారా షాపులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 15 మండలాల్లో 52 షాపులకు సంబంధించి మూడుగంటల్లోపే లాటరీ ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమంఅంతా పారదర్శకంగా జరగడంతోపాటు వీడియో రికార్డింగ్ కూడా చేయడం జరిగిందన్నారు. లాటరీ ద్వారా ఎంపిక చేసిన షాపుల యజమానులు రిటైల్ ఎక్స్ఛేంజ్ టాక్స్ క్రింద 10 శాతం డబ్బులు చెల్లించివారికి వెంటనే ప్రొవిజనల్ అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు ఈనెల 16 నుండి వీరి ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న మద్యం షాపులకు సంబంధించి మద్యం కు కూడా డబ్బులు చెల్లిస్తే వారికి ఉమ్మడి జిల్లాలోని నెల్లిమర్ల కేంద్రం నుండి మద్యం సరావరాచేయడం జరుగుతుందన్నారు. లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐదు సర్కిల్ పరిధిలోని సిఐలు కె .సురేష్, డి పద్మావతి, సూర్య కుమారి, శేఖర్ బాబు, దాసుతోపాటు ఆయా సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వారితోపాటు పలు మండలాలకు చెందిన తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బంది పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 12 షాపులకు లాటరీ ద్వారా ఎంపికైన దరఖాస్తుదారులు వెల్లడి

విశాలాంధ్ర-సీతానగరం : సీతానగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బలిజిపేట, గరుగుబిల్లి, సీతానగరం మండలాలకు చెందిన 12 షాపులకు సోమవారంనాడు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభారాణి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్‌లు లాటరీ ద్వారా డ్రాతీసి షాపుల యజమానులను ప్రకటించారు. వారు ప్రకటించిన ఆదేశాల మేరకు బలిజిపేటమండలంలోని 1 నుండి 5 షాపులకు వరుసుగా గోపాలశెట్టి వెంకటరమణ, తెంటు వెంకట అప్పలనాయుడు, కొత్తపల్లి శ్రీరామ మోహనరావు, సుంకరి సాయిరమేష్, పైల నాగభూషణరావులు డ్రాలో ఎంపికయ్యారు. గరుగుబిల్లి మండలంలోని 7, 8,9 షాపులకు మర్రాపు స్వర్ణలత, నల్ల చంద్రశేఖరరావు, ఎస్ బినోదరావు డ్రా లో ఎంపికయ్యారు. సీతానగరం మండలంలోని 47,48,49,50 షాపులకు వరుసగా గాజాపు శంకరరావు (తాతబాబు), దామినేని వీర వెంకట సత్య వరప్రసాద్(ఏడుకొండలు), కర్రి శివున్నాయుడు, ఆరిశెట్టి గోవిందరాజులు డ్రాలో ఎంపికయ్యారని సిఐ డి.పద్మావతి తెలిపారు. మీరంతా ప్రభుత్వానికి మొదటి విడతగా చెల్లించాల్సిన రిటైల్ ఎక్స్చేంజ్ టాక్స్ తో పాటు మద్యం కోసం చెల్లించాల్సిన డబ్బులను కూడా చెల్లించే ప్రక్రియ పూర్తి చేయడంతో ఈ నెల 16 నుండి వీరి ఆధ్వర్యంలో కొత్త మద్యంషాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. పార్వతీపురంలో జరిగిన డ్రా కార్యక్రమంలో తనతోపాటు ఎస్ఐ షరీఫ్, సిబ్బంది వి.అప్పలకొండ, కె.గౌరు, జి భూషణరావు, అనంతరావు, టి.శేషగిరిలు పడుకున్నారని తెలిపారు.

పీడిత ప్రజల హక్కుల పోరాట యోధుడు ప్రొఫెసర్ సాయిబాబా!

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తోట జీవన్

విశాలాంధ్ర-కురుపాం : పీడిత ప్రజల హక్కులకై తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ప్రొఫెసర్ సాయిబాబా జీవితం ఆదర్శనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ కొనియాడారు, సోమవారం మండలంలోని కొండబారిడి గ్రామంలో ప్రొఫెసర్ సాయిబాబా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా, మావోయిస్టు యాక్టివిస్టుగా ముద్ర వేయబడి పదేళ్ల జైలు శిక్షలతో అనారోగ్యం పాలైన ప్రొఫెసర్:సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు..90 శాతం అంగవైకల్యంతో అమలాపురం నుండి హైదరాబాదుకు అక్కడి నుండి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాల గుండా ఆయన సాగించిన పయనం ఎంతోమందికి ఆదర్శం అన్నారు. తీవ్రమైన రాజ్య హింసలో,అకారణ శిక్షల మధ్య దశాబ్దం పాటు తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ఆయన జీవితం నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.దేశద్రోహ చట్టాలతో, లాంటి నిరంకుశ చట్టాలతో నిరపరాధిగా నిరూపించుకునే బాధ్యత రాజ్యం నుండి ముద్దాయికి సంక్రమించడం, పదేళ్ల తర్వాత నిరపరాధిగా తేల్చడమే అతని మరణానికి మూలకారణం అన్నారు. అందుకే ఇది రాజ్యం హత్య తప్ప మరొకటి కాదన్నారు.భారత న్యాయ సంహిత పేరిట వలస చట్టాలను మరింత పదును పెడుతున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కి, దండకారణ్యంలో ప్రజలపై అధర్మ యుద్ధాన్ని సాగిస్తున్న పాలక కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమే,జి.యన్ సాయిబాబాకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజా సంఘాల తరవున ప్రొఫెసర్ సాయిబాబాకు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య,కుండంగి లింగరాజు,పార్టీ జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాద్, మండంగి రాజేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్: జి.యన్ సాయిబాబాకి విప్లవ జోహార్లు.

సూరంపేట సమీపంలో ఏనుగుల గుంపు

విశాలాంధ్ర-సీతానగరం : ఏనుగుల గుంపు సోమవారం సాయంత్రం సీతానగరం మండలం లోని సూరంపేట ఎఫ్ సి ఐ గుడౌన్ సమీపంలో సంచరిస్తున్నాయి. తమ వరిపంటలను నాశనం చేసినట్లు టీడీపీ నాయకుడు, చిన్నారాయుడుపేట రైతు మర్రాపు సత్యనారాయణ తెలిపారు. తమ పంచాయతీ పరిధిలోని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ,పోలీసు, అటవీ అధికారులు తెలియజేస్తున్నారు. ఏనుగులను కవ్వించవద్దని కోరారు. గతవారం రోజులనుండి ఇదేమండలంలో ఏనుగుల గుంపు ఉండటం గమనార్హం.

గిరిజన గ్రామాల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం పరిధిలో పత్తిక గుడా గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పంచాయతీల పరిధిలో గిరిజన గ్రామాలు అభివృద్ధి కొరకు అనేక అభివృద్ధి పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టుకు ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆదేశాలు మేరకు సీతంపేట మండలంలో గల పత్తికగూడ అనే గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమని నిర్వహించారు ఇందులో భాగంగా ఐటీడీపీ కోఆర్డినేటర్ .హిమరక పవన్ పవన్ మరియు సర్పంచులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

పల్లె పండుగ - ప్రగతికి అండగా.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కురుపాం/గుమ్మలక్ష్మీపురం : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పండుగ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అండగా నిలస్తుందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఈనెల 14-20వతేదీ వరకూ గ్రామాల్లో పల్లె పండుగ లో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా గుమ్మలక్ష్మీపురం మండలంలో సవర కోటపాడు ఐటీడీఏ పార్కులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న సి.సి రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం కురుపాం మండలంలోని మరిపల్లి, దురుబిల్లి గ్రామాల బిటీ రహదారుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రతి పల్లెలో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మన్నారు. మంచి పాలన అందించడమే పాలకుల లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఎంపీడీవోలు సాల్మన్ రాజ్, ఉమామహేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, కలిసేటి కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోల రంజిత్ కుమార్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు నాయకులు వెంపటాపు భారతమ్మ, రామారావు, వంశీ, దాసు, సర్పంచులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: పల్లెల అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయం అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని అడ్డాపుశిల గ్రామంనుండి పిన్నింటి రామినాయుడువలస గ్రామంవరకు రెండు కిలోమీటర్ల పొడవున 75 లక్షలు రూపాయలతో నిర్మించనున్న బిటిరోడ్డుపల్లె పండగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గద్దినెక్కించారని వారి ఆశలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు ఎంతగా ఆదరించారు. ప్రజలు తమ పైన ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చూపుతున్నారని ఎమ్మెల్యే వివరించారు.ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో వాటిని పూర్తి చేసేందుకు అందుకు తగ్గ నిధులు విడుదల చేయడం కూడా జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. మంచి పాలన అందించడమే పాలకుల లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైపనింగ్ చాంబర్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:- పళ్ళు పండించేందుకుగాను ప్రాణాంతక రసాయనాల వాడకం లేకుండా చూడాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ని కలిసి జిల్లాలో అరటి, మామిడి తదితర వాటికి కాల్షియం కార్బైట్ తదితర ప్రమాదకర రసాయనాలను వాడి కృత్రిమంగా పళ్ళు పండించి విరివిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. వాటి వలన ప్రజలు క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. కావున పార్వతీపురం మార్కెటింగ్ కమిటీలో గతంలో రైపనింగ్ చాంబర్స్ ను ఏర్పాటు చేశారన్నారు. వాటిలో ఆరోగ్యానికి హానికరం లేనటువంటి ఇథలీన్ ను వినియోగించి పళ్ళను పండించవచ్చున్నారు.దానిని వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

ఘనంగా పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు

విశాలాంధ్ర-సాలూరు : పల్లెల్లో రోడ్లు,వ్యవసాయ కుంటలు,పశువుల శాలలు,ఇంకుడు గుంతల నిర్మాణాల వంటి పనులు రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలలో చేపట్టేందుకు పల్లె పండుగ పేరిట ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని వీటిని విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ,స్త్రీ శిశుసంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అక్టోబర్ 20వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. మన్యం జిల్లాలో జరగనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా జరిపించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి సంక్రాంతికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుని వెళ్లాలన్నారు. ప్రజల భాగస్వామ్యం తో ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖ పల్లి పంచాయతీలోని శుద్ధ గూడెం గ్రామం నుండి పెద్దమట్టపల్లి వరకు రహదారి పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా రెండు కోట్లతో రహదారి మంజూరు అవటంతో సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి స్థానిక సర్పంచ్ పూనం. సరోజిని ఎంపీడీవో ఫణీంద్రరెడ్డి, చేతుల మీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదలు రావడంతో మైదాన ప్రాంతం ప్రజలు మండలానికి రావడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శుద్ధ గూడెం గ్రామం నుండి పెద్ద మట్ట పల్లి గ్రామం వరకు రెండు కోట్లు మంజూరు చేపించామని వరదలు వచ్చిన ఈ రహదారి వెంబటి మండలానికి రాకపోకలు జరుగుతాయనీ ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందనీ సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ రహదారి వెంబటి రేఖపల్లికి ఆస్పత్రులకు బ్యాంకులకు నిత్యవసర సరుకులకు తాసిల్దార్ కార్యాలయానికి రావడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ పెద్దమట్టపల్లి ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు, మండల నాయకులు పంకు. సత్తిబాబు, కె.సత్యనారాయణ టిడిపి నాయకులు బుర్కా కన్నారావు, సవలం. రాజేంద్రప్రసాద్, ఎన్ఆర్‌జిఈఎస్ ఏపిఓ, సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 14వ

తేది నుండి 20వ తేదీ వరకు పల్లెపండుగ-పంచాయతి వారోత్సవాలు రాష్ట్రమంతట అన్ని పంచాయలలో వారోత్సవాలు జరపవలేనని నిర్దేశించియున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మండలం లోని అన్ని గ్రామ పంచాయతిలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. ఫణీంద్ర ఆధ్వర్యంలో పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు ప్రారంభం కాగా ఇందులో భాగంగా అన్ని పంచాయతిలకు మంజూరైనటువంటి గ్రాంటుల పనుల వివరాలు.

చినమట్టపల్లి	-	2.73 కోట్లు
పెద మట్టపల్లి	-	5.00 కోట్లు
జీడిగుప్ప	-	0.54. కోట్లు
కుందులూరు	-	1.48. కోట్లు
ములకనపల్లి	-	1.87. కోట్లు
రాజు పేట	-	0.76. కోట్లు
రేఖపల్లి	-	7.90. కోట్లు
రామవరం	-	2.20. కోటు
శ్రీరామగిరి	-	1.31. కోట్లు
తుమ్మిలేరు	-	0.27. కోట్లు
వడ్డిగూడెం	-	2.14. కోట్లు

వెరసి వి.ఆర్.పురంకు గాను = 26.05. కోట్ల నిధులు విలువైనసి సి రోడ్లు, బి టి రోడ్లు, అన్నవరం వంతెన, గోకులం షెడ్లు, ఫారం పాండ్స్, ట్రెంచెస్, అభివృద్ధి వనులను శంకుస్థాపన చేసి ప్రారంభించటమైనది. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు కారం లక్ష్మి, జెడ్పిటిసి రంగారెడ్డి, సర్పంచులు, ఎం.జి.ఎన్.ఆర్ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం సున్నంపాడు

పంచాయతీ తుర్రూరు గ్రామంలో సోమవారం ఎంపీడీవో ఏ. వీరకిషోర్ ఆధ్వర్యంలో, పల్లె పండుగ కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల కోరుకున్న అభివృద్ధి, పల్లె రూపురేకలు మార్చుకొనుటకు ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రభుత్వం నుండి 4500 కోట్లు నిధులు విడుదల చేశారని ఎంపీడీవో ఏవిఆర్ కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

చింతపల్లి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ

పథకాలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నాయని ఇందులో భాగంగానే పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నవరం పంచాయతీ సర్పంచ్ పాంగి సన్యాసిరావు అన్నారు. ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు కొర్ర సూరిబాబుతో కలిసి అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలను నిర్వీర్యంచేసి, సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా చేశారన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే పట్టుకొమ్మలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ

లక్ష్మీనారాయణ, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, ఉపాధిహామీ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చింతపల్లి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పల్లె పండగ పంచాయతీల అభివృద్ధికి వరమని బెన్నవరం పంచాయతీ సర్పంచ్ బచ్చుల సన్యాసమ్మ అన్నారు. పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కమ్యూనిటీ షాక్ పిట్‌ను ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు సోనితో కలసి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీలకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. నాడు వైకాపాలో ఉత్సవ విగ్రహాలుగా ఉన్న సర్పంచ్ వ్యవస్థ నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గుర్తింపులోకి వచ్చిందన్నారు. ఇటువంటి ప్రభుత్వంలో పంచాయితీలు అభివృద్ధి బాట పట్టే అవకాశం ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ లక్ష్మీనారాయణమూర్తి, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు ఉల్లి సీతారాం, ఉగ్రంగి లక్ష్మణరావు, ఉపాధిహామీ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంగవరం : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ

కార్యక్రమంలో భాగంగా గంగవరం గ్రామపంచాయతీ లో సుమారు 26 లక్షల రూపాయల విలువైన సీసీ రోడ్లు,పశువుల షెడ్లు నిర్మాణాలకు సర్పంచ్ అక్కమ్మ గారి చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ కలుముల అక్కమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో గ్రామ సభ్యులు నిర్వహించి ప్రజలకు అవసరమైన పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గుర్తించిన పనులకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాదేవి, స్పెషల్ ఆఫీసర్ సిద్దేశ్వరరావు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బుల్లియమ్మ, కొమ్మన చిన్నారావు, మాజీ ఎంపిపి డాక్టర్ తీగల ప్రభ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుంజం సిద్దు, పంచాయతీ సెక్రటరీ కృష్ణ స్వామి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని సోమవారం అనంతగిరి పంచాయతీ తాడిగుడ గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అనంతగిరి మెయిన్ రోడ్డు నుండి తాడిగుడ జలపాతం వరకు రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. 6,రూ కోట్ల నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ సోమ్మెల, రూతు ఆధ్వర్యన కూటమి అరకులో ఇంచార్జ్ దోన్ను దొర, జెడ్పిటిసి దీసరి గంగరాజు, ఎంపీపీ శెట్టి,నీలవేణి, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించే అరకులో ఇంచార్జ్ దొండ దొర మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని పర్యాటక ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఆయన అన్నారు. అలాగే గత ప్రభుత్వం పర్యాటక ప్రాంతాన్ని ఏ విధంగా పట్టించుకోలేదని వచ్చే పర్యాటకంలో అసంతృప్తి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ నీలవేణి, జడ్పిటిసి గంగరాజు మాట్లాడుతూ, పల్లె పండుగ ద్వారా గిరిజన పల్లెలు అభివృద్ధి చెందుతాయని ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అభివృద్ధికు ప్రతి సర్పంచ్, ఎంపీటీసీలు కార్యకర్తలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి

కుమార్, సర్పంచులు, అప్పారావు కొర్రా, సింహాద్రి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నాయుడు ఈసీ, పవన్, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మండలంలో శంబర, ఎస్ పెద్దవలస కవిరిపల్లి

గ్రామపంచాయతీలో మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో డిడి స్వరూప రాణి, ప్రజా ప్రతినిధులు సమక్షంలో అభివృద్ధి కార్యక్రమాలు పై భూమి పూజ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధానంగా మండలంలో శంబర గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరైనాయి. గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కృషితో, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ చొరవతో గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి రెండు కోట్ల 44 లక్షల రూపాయలు నిధులు మంజూరైనాయి. శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరను దృష్టిలో పెట్టుకుని గ్రామంలో ఆరు రోడ్ల తో పాటు సిసి డ్రైన్లు మంజూరు కావడం విశేషం. ఈ మేరకు సోమవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపరాణి ఆధ్వర్యంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన పనులకు భూమి పూజ కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ వెదుర్ల సింహాచలమమ్మ, ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు అధికార ప్రజాప్రతినిధుల చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు వనం గుడి వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే క్యూ లైన్ వద్ద గల సీసీ రోడ్డు నిర్మాణానికి కూడా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో సిరిమాను తిరిగే ప్రధాన రహదారిని 200 మీటర్ల పొడవున సీసీ రోడ్డుతో పాటు డ్రైన్లు నిర్మించేందుకు 50 లక్షల రూపాయలు నిధులు మంజూరైనాయి. అలాగే వనం గుడి వద్ద పార్కింగ్ ప్రదేశంలో సిసి రోడ్ నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరైనాయి. చదురు గుడి క్యూలైన్ల ప్రాంతంలో సిసి రోడ్ నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.

ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రాణదాత ట్రస్ట్ రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-సాలూరు : విజయవాడలో వరదల కారణంగా నిరాశ్రయులైన వారికి సహాయ నిమిత్తం సాలూరుకి చెందిన ప్రాణదాత ట్రస్ట్ వారు రూ.లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. సోమవారం ఉదయం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి.సంధ్యారాణికి క్యాంప్ కార్యాలయంలో కలసి ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేయాల్సిందిగా కోరుతూ లక్ష రూపాయలు చెక్‌ను ప్రాణదాత ట్రస్ట్ ఛైర్మన్ డా.గణేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దానగుణం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టాలలో ఉన్న తోటివారిని ఆదుకునేందుకు వీలైనంతవరకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇందుపూరి నారాయణరావు, గంటా వెంకటరాజు,ఉప్పల వెంకటేశ్వరావు, వడ్డాది షణ్ముకుముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

తోటవలసలో పల్లె పండగ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని కోర్రాయి పంచాయతీ తోటవలస గ్రామంలో పంచాయతీ సర్పంచ్ పి.కొములు ఆధ్వర్యంలో సోమవారం పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోసాల నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు, టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, జనసేన పార్టీ నాయకుడు లక్ష్మణరావు, సూపర్ వైస్ ఎంపీపీ నరేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేఖపల్లి ఆసుపత్రిని ఎంపీపీ, సర్పంచ్‌లు పరిశీలన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రి ని ఎంపీపీ కారం లక్ష్మి స్థానిక సర్పంచ్ పూనం. సరోజిని తోపాటు సిపిఎం బృందం సోమవారం పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులను వారికి సక్రమంగా వైద్యం జరుగుతున్న విషయం తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్ సిబ్బంది ఎవరూ లేరని సోమవారం సంత కావడంతో అన్ని గ్రామాల నుండి ప్రజలు మండలానికి వస్తారని డాక్టర్ సిబ్బంది లేకపోవడంతో రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని ఇలాంటప్పుడు గవర్నమెంట్ ఆసుపత్రి ఉండి ఎందుకు అని ఎద్దేవా చేశారు. జీతాలు తీసుకుంటున్నారు తప్ప ప్రజలకు సరైన వైద్యం అందట్లేద ని తక్షణమే డాక్టర్స్ సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు సరైన వైద్యం అందించాలని వైద్యాధికారుల ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ సిపిఎం జిల్లా నాయకులు పూనం. సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు, నాయకులు పం కు. సత్తిబాబు, కె. సత్యనారాయణ, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సాలూరులో మినీ జాబ్ మేలా

విశాలాంధ్ర-సాలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేడు సాలూరులో మినీ జాబ్ మేళా జరగనున్నది. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువుకుని 18- 25 ఏళ్ల లోపు గల నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 15న సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే మినీ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. మంగళవారం ఉదయం 9.00గం.లకు జాబ్ మేళా ప్రారంభం కానుంది. వివిధ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొని, అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోనున్నారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://skilluni-verse.apssdc.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తోపాటు వారి బయోడేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు (ఒరిజినల్ మరియు జెరాక్స్), ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకాగలరు. ఇతర వివరాలు, సందేహాల కొరకు 73825 59022, 94947 77553 మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు.

స్పందన అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

అధికారులను హెచ్చరించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. వచ్చిన అర్జీలపై తగిన సమాచారం ఇవ్వదగిన అధికారులు మాత్రమే పీజీఆర్ఎస్‌కు హాజరుకావాలన్నారు. గత వారంలో వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలిస్తూ తక్షణచర్యలు తీసుకోవాలని, లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమవారం వివిధ ప్రాంతాలనుండి 119మంది దరఖాస్తులు అందజేశారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవలు కలిసి అర్జీదారులనుంచి వినతులను స్వీకరించారు. కురుపాం మండలం పరిధిలోని చెక్ డ్యామ్ కు 2011సం.లో వచ్చిన తుఫాను వలన భారీగండి పడి పూర్తిగా పాడైందని, తద్వారా ఆయకట్టు కింద ఉన్న 200 ఎకరాల వ్యవసాయ భూమికి నీరులేకుండా పోయిందన్నారు. కావున చెక్ డ్యామ్ కు మరామ్మత్తులు చేపట్టి, పంట భూములకు సాగునీరు అందించాలని గ్రామ గిరిజన రైతులు కలెక్టర్ ను కోరారు. ఈప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో జిల్లాలోని అందరు అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ శాఖ మహాసభ నిర్వహణ

విశాలాంధ్ర-అనంతగిరి : సోమవారం కొత్తూరు పంచాయతీ శాఖ మహాసభ జరిగింది. ముందుగా సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య మాట్లాడుతూ కొత్తూరు పంచాయతీ పరిధిలోని తీగలమాడ చిటలగరువు వంటల మామిడి తోటవలస గ్రామాలలో సాగు రైతులకు ఫారెస్టు పోడు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అటవీ హక్కుల చట్టం తీసుకొచ్చి 18 సంవత్సరాలు దాటిన నేటికీ సగం మందికి కూడా పట్టాలు మంజూరు చెయలేదని విమర్శించారు రైతులు సాగు చేసి జీడి మొక్కలు నాటిన చోట ఫారెస్టు అధికారులు వచ్చి ప్లాంటేషన్ వేస్తామని రైతులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఫారెస్టు అధికారులు పునరాలోచన చేసి రైతులు సాగులో ఉన్న భూముల జోలికి పోకుండా చూడాలని కోరారు లేదంటే రైతులతో కలిసి తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు అనంతరం కొత్తూరు పంచాయతీ సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శిగా పాలికి ఓసేపు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పాంగి పుయు బురిడి హరి గెమ్మెల లక్ష్మణరావు సారా రామన్న అంబ్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ సభకు స్థలం పరిశీలన

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండల కేంద్రం మారేడుమిల్లి గ్రామంలో ఈనెల 19వ తారీఖున ప్రజాదర్బార్ సభ నిర్వహించబడుతుందని, ప్రభా వేదికను స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయం మైదానంలో సభ ఏర్పాటుకు స్థలం పరిశీలించినట్లు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షుడు విజయ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షుడు గురువు శేష్‌కుమార్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.వీరకిషోర్, మండల టిడిపి ఉపాధ్యక్షుడు కర్రీ సన్యాసిరెడ్డి, మండల మాజీ టిడిపి అధ్యక్షుడు బీసెట్టి అప్పాజీ పాల్గొన్నారు.

జోరుగా అక్రమ కలప రవాణా... చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు

విశాలాంధ్ర-దేవీపట్నం : కంచే చేను మేస్తే అన్న చందంగా మారింది దేవీపట్నం మండలంలోని అటవీ శాఖ అధికారుల తీరు. పోలవరం ముంపు గ్రామాల్లో రైత్వారీ భూముల్లో ఉన్న విలువైన టేకు చెట్లు ఆ రైతులకే తెలియకుండా మాయమౌతున్నాయంటే అక్రమార్కులతో అటవీశాఖ అధికారులు ప్రమేయం ఏస్థాయిలో ఉన్నాయో ఇట్టే అవగతం అవుతుంది. మొన్న దేవీపట్నం మండలం చిన రమణయ్య పేటలో విలువైన టేకు చెట్లు రాత్రులకే రాత్రే మాయమయ్యేయంటే అక్రమార్కులకు ఆ దన్ను సాయం ఏ స్థాయిలో అందుతుందో ఇట్టే చెప్పొచ్చు. ఇదిలా ఉంటే దేవీపట్నం మండలం ఇందుకూరు పరిసర ప్రాంతాల్లో అక్రమ కలప రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. రైత్వారీ పొలాల్లో వేప కలపను జీడి మామిడి కలపను అడ్డం పెట్టుకుని మారుజాతి కలపను తరలించే పనిలో అక్రమార్కులు పడ్డారంటే పరిస్థితి ఎలా ఉందో చెప్పొచ్చు. అయితే నూతనంగా వచ్చినటువంటి ఎఫ్ఆర్‌వో ఇందుకూరు రేంజ్ ఆఫీసర్ అక్రమార్కులకు బ్రేకులు వేయడం జరిగింది. అయితే ఆక్రమార్కులకి ఇందుకూరు పరిసర ప్రాంతాల నుంచి లోడ్ వేసుకుని వాటి మాటున మారుజాతిని తరలిస్తున్నారు. టాటా ఏసిలో పది టన్నులుగల వేప మారిజాతి కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం జరిగింది. దీన్ని రేంజ్ ఆఫీసర్ దాడిచేసి పట్టుకొనటంలో విషయం వెలుగుల్లోకి వచ్చింది. అయితే గతంలో అటవీ శాఖలో కొందరు అవినీతి అవకతవకలకు పాలపడటంతో అక్రమ కలప రవాణా యదేచ్ఛగా సాగిందని కొత్తగా విధుల్లో చేరిన అధికారి ఉక్కుపాదం మోపటంతో ఆ ఆటలు ఇక సాగవని పలువురు చెబుతున్నారు. ఇకనైనా అక్రమ కలపకు చెక్ పెడతారా లేదా వేచి చూడాలి.

ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సుకు చింతూరు యువకుడు ఎంపిక

విశాలాంధ్ర-చింతూరు : హైదరాబాదులోని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సులో శిక్షణ పొందేందుకు చింతూరు యువకుడు రామవరపు రతన్ రాజు ఎంపికయ్యాడు. ఈ శిక్షణ సికింద్రాబాద్ లోని మినర్వా హోటల్ లో ఇంపాక్ట్ ఫౌండర్ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వరావు రెండు రోజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానం సాధించటం కోసం శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొని సర్టిఫికెట్ పొందిన వ్యక్తి తమ గ్రామం, పట్టణం, మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ, గురుకుల పాఠశాలల్లోనూ, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న రతన్ రాజు ఈ ట్రైనింగు తమకు ఎంతగానో ఉపయోగపడిందని, తనకు అందుబాటులో ఉన్న అన్ని పాటశాలల కు వెళ్లి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పొందటంపై శిక్షణ ఇస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో, నేషనల్ సెక్రటరీ సుధీర్ బంధంరావురి, ఇంపాక్ట్ ట్రెయిన్ ద ట్రైనర్ సీనియర్ మెంటర్స్,ఇన్చార్జి త్రినాథ్ దాసరి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన మద్యం షాపుల కేటాయింపు

52 షాపులకు 1393 దరఖాస్తులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు ప్రశాంతంగా ముగిసింది. సోమవారం స్థానిక ఎం.ఎ. నాయుడు కన్వెన్షన్ హాలులో కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో లాటరీ నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ గెజిట్ సీరియల్ ప్రకారం లాటరీ పద్ధతిలో జిల్లాలోని 52 మద్యం దుకాణాల కేటాయింపు జరిగింది. మాన్యువల్ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాల కేటాయింపు ప్రక్రియను అధికారులు నిర్వహించారు. జిల్లాలోని 52 మద్యం దుకాణాలకు 1393 దరఖాస్తులు వచ్చాయి. తొలుత లాటరీ ఏర్పాట్లను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం లాటరీ ద్వారా టోకెన్ నెంబర్లను తెలియజేస్తూ దరఖాస్తుదారులకు కలెక్టర్ చూపించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శోభిత, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 15, అక్టోబరు 2024

ఓటర్ల జాబితాను సిద్ధం చేయండి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : నీటి సంఘాల ఎన్నికలు సమీపిస్తుండడంతో ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని మండల తహసీల్దార్ దప్పు పకీరు నీటిపారుదలశాఖ ఏఈ జీవి. రఘులు విఆర్వో లను ఆదేశించారు సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో విఆర్వో లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఏఈ రఘు మాట్లాడుతూ మండలంలో మీడియం ఇరిగేషన్ కింద జియ్యమ్మవలస,గెడ్డతిరవాడ, తుంబలి శిఖబడి, గౌరమ్మపేట, పరజపాడు, కుదమ పరిధిలో 8 సంఘాలు ఉన్నాయని, సంఘానికి 12 మంది ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఉన్నారన్నారు. వీఆర్వోలకు తమ పరిధిలో ఉన్నరైతు ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. అనంతరం మండల తహసిల్దార్ మాట్లాడుతూ వీఆర్వోలకు ఇప్పటికే వారి పరిధిలో ఉన్న భూములు జాబితాను ఇవ్వడం జరిగిందన్నారు దీని ప్రకారంజాబితాను సిద్ధంచేసి తయారు చేయాలని చెప్పారు.

విద్యార్థులకు వెంటనే 'అపార్' నెంబర్‌ను క్రియేట్ చేయాలి

జిల్లా వృత్తి విద్యాధికారిణి డి.మంజుల వీణ ఆదేశాలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాలో గల అన్ని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వెంటనే 'అపార్' (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) నెంబర్‌ను క్రియేట్ చేయవలసినదిగా పార్వతీపురం మన్యం జిల్లా వృత్తి విద్యాధికారిణి డి.మంజుల వీణ ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. సోమవారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల ఆడిటోరియంలో ప్రభుత్వ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఎపిఎంఎస్, కెజిబివి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులకు శాశ్వత విధానంలో ప్రత్యేక సంఖ్యతో కూడిన గుర్తింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్న నేపథ్యంలో జిల్లాలో గల జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు అపార్ ఐడిని కేటాయించవలసినదిగా ప్రిన్సిపాల్ లకు సూచించారు. ఇంటర్ బోర్డు నిర్వహిస్తున్న యుడైస్ ప్లస్ వెబ్సైట్లో విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక నెంబరు కేటాయించి ఉన్న విధానం అమల్లో ఉందని, అయితే సంబంధిత విద్యార్థి ఇంటర్ పూర్తికాగానే యుడైస్ ప్లస్ డేటా గడువు తీరిపోతుందని, డిగ్రీ, పిజి విద్యలకు వెళ్లే విద్యార్థులకు సంబంధించిన అకాడమిక్ ప్రగతి, గతంలో చదివిన కోర్సుల వివరాలు నమోదు చేసే వ్యవస్థ లేకుండా పోయిందని, కేంద్రం అమల్లోనికి తీసుకు వస్తున్న "అపార్"తో ఆయా సమస్యలకు చెక్కు పడనుందని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థికి కేటాయించే విశిష్ట సంఖ్య ద్వారా సంబంధిత విద్యార్థికి సంబంధించిన అకాడమీ ప్రగతి, చదివిన కోర్సుల డేటా ప్రభుత్వం వద్ద ఉంటుందని, వివిధ బోర్డులు, యూనివర్సిటీలు జారీ చేసే ప్రతి సర్టిఫికెట్ పైన 12 అంకెలతో కూడిన అపార్ నెంబర్ ను ముద్రిస్తారని, దీన్తో జవాబుదారీ తనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అందుబాటులోకి తెస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అంగీకారాన్ని తీసుకొని "అపార్"కు వివరాలు నమోదు చేయాలని ప్రిన్సిపాల్ లకు ఆమె సూచించారు. ఆధార్ అప్డేషన్ కోసం దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్/సచివాలయం/ బ్యాంకులకు వెళ్లి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఇంతవరకు సుమారుగా 1,280 మంది "అపార్" ఐడీలను జనరేట్ చేసుకోవడం జరిగిందని, పార్వతీపురం మన్యం జిల్లాలో జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు జనరల్ 3386, 2806 మొత్తం 6192 ఒకేషనల్ కోర్సులో 1646, 1550 మొత్తం 2996 మొత్తం విద్యార్థులు 9188. రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు జనరల్ 3147, 2609 మొత్తం 5756. ఒకేషనల్ కోర్సులో 1605, 1669 మొత్తం 3274 మొత్తం 9030. మొత్తంగా జనరల్ విద్యార్థులు 5415, 6533, మొత్తం11948 మంది ఒకేషనల్ విద్యార్థులు 3251, 6270 మొత్తం విద్యార్థులు 18218 చదువుతున్నారని తెలిపారు.

ప్రతీ రోగికీ పూర్తి స్థాయిలో ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలి

వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర-బెలగాం : ప్రతీ రోగికీ పూర్తి స్థాయిలో ఆరోగ్య తనిఖీలు, నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం మండలం పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రికార్డులో రోగుల ఆరోగ్య సమస్యల వివరాలు పరిశీలించి జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చేవారికి నిర్వహిస్తున్న పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు, చికిత్స వివరాలు పై సిబ్బందిని ఆరా తీశారు. రోగుల ఆరోగ్య సమస్యలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతీ రోజూ రోగ నిర్ధారణ పరీక్షలు ఏ మేరకు చేపడుతున్నారో, వాటి ఫలితాల వివరాలు ల్యాబ్ రికార్డులో తనిఖీ చేశారు. జ్వర లక్షణాలతో ఉన్న ప్రతీ ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి అని ఆదేశించారు. సివిల్ ఎన్‌క్వైర్ ద్వారా నిర్వహిస్తున్న రక్త పరీక్షల నివేదికల్లో ఎవరికైనా ప్లేట్లెట్ల సంఖ్య తక్కువగా గుర్తిస్తే వెంటనే వైద్యాధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ మండుల నిల్వలను తనిఖీ చేసి ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు (నీలి రంగు) లభ్యతను పరిశీలించి అన్ని పాఠశాలలో అందుబాటులో సిద్ధంగా ఉంచాలన్నారు. మండల కాల పరిమితిని ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ప్రసవాలు గదిని పరిశీలించి ప్రతీ నెలా ఏ సాధారణ కాన్పులు చేసేందుకున్నారని సిబ్బందిని అడిగి పార్యురిషన్ రిజిస్టర్ తనిఖీ చేసారు. విహెచ్సీలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వి. అనూష, సూపర్వైజర్లు జయగౌడ్, వెంకటనాయుడు, పార్వతి శంకరరావు, జయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టి అభ్యర్థులు 3 నెలల శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-పాచిపెంట : సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమశాఖ అమరావతి వారి ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు డి.ఎస్.సి పరీక్ష కొరకు ఉచిత భోజన, వసతి సౌకర్యములతో కూడిన మూడు నెలల పాటు శిక్షణ పొందుటకు https://mdfc.apcfss.in మరియు https://jnanabhumi.ap.gov.in ఆన్లైన్ పోర్టల్లో ఎస్ ఒక దానిలో అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకోవాలి. దరఖాస్తు నమోదు చేసుకొనుటకు పైన తెలిపిన ఆన్లైన్ పోర్టల్స్ లో తేది :11.10.2024 నుండి తేది :21.10.2024 వరకు అవకాశం కల్పించడమైనది. ఎస్.జి.టి.లకు ఇంటర్మీడియట్ తో పాటు డైట్ సెట్ మరియు టెట్, స్కూల్ అసిస్టెంట్స్ కు డిగ్రీ మరియు బి.ఈడి మరియు టెట్ విద్యార్హతలు కలిగిన వారు అర్హులు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ. 2,50,000/-లలోపు కలిగిన విద్యార్థులు అందరు అర్హులు. ఆన్లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడును. కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారత అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు తెలియజేయుచున్నారు.

ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు : 11.10.2024 నుండి 21.10.2024 వరకు.

హాల్ టికెట్స్ డౌన్ లోడింగ్ : 22.10.2024 నుండి 25.10.2024 వరకు.

ఆన్లైన్ పరీక్ష తేదీ : 27.10.2024

మెరిట్ లిస్ట్ ప్రకటన తేదీ : 28.10.2024

జిల్లా వారీగా ఎంపికైన వారి లిస్టు ప్రకటన : 30.10.2024

కోచింగ్ సెంటర్ వారీగా అభ్యర్థుల ఎంపిక తేదీ : 03.11.2024

కోచింగ్ మొదలవు తేదీ : 06.11.2024

పూర్తి వివరాల కోసం ఆన్లైన్ పోర్టల్స్‌లో చూడగలరు

చుట్టుమెట్ట గ్రామంలో పలు సమస్యలు

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల కేంద్రంలోని చుట్టుమెట్ట గ్రామంలో పలు సమస్యలు తాండవిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఆ గ్రామంలో తాగునీరు సెల్ఫోన్ సిగ్నల్ రోడ్డు సమస్య ఉందని గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. ఈనెల మూడవ తారీఖున రేషన్ బియ్యం ఇచ్చుటకు ఐదుసార్లు రేషన్ బియ్యం ఇవ్వు వాహనం గ్రామంలో రాగా వచ్చిన ప్రతిసారి కల్ల మొబైల్ సిగ్నల్ లేక మిషన్ పనిచేయక నానా అవస్థలు పడుతున్నామని గ్రామస్తులకు రెండు పరలంగుల దూరంలో సెల్ సిగ్నల్ ఉన్న ప్రదేశంలో ప్రతిసారి తీసుకువెళితేయ రేషన్ బియ్యం ఇవ్వటం జరుగుతుందని అలాగే వృద్ధాప్య పింఛను ఇచ్చుటకు కూడా నానా అవస్థలు పడుచున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడవడానికి కాళ్లు రాని వాళ్ళు గ్రుడ్డివారు సైతం రెండు పరలంగుల దూరం సిగ్నల్ ఉన్న ప్రదేశానికి వచ్చి వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి సంబంధిత అధికారులు స్పందించి సెల్ సిగ్నల్ చుట్టుమెట్ట గ్రామానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు పలుమార్లు అధికారుల దృష్టికి పెట్టిన ఫలితం ఉండటం లేదని గ్రామస్తులు అంటున్నారు అలాగే గ్రామంలో పిడుగుపాటుకు త్రాగు మంచినీరు బావి కూలిపోవటంతో బావి అతి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ అధికారులకు తెలియచేయవదినప్పటికీ అధికారుల స్పందన లేదని గ్రామస్తులు తెలియపరుస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు .. వీని పై స్పందించి తగు పరిష్కారం చేపడతారని చుట్టుమెట్ట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మద్యం దుకాణాల డ్రాలో విజేతలు వీరే...

విశాలాంధ్ర-కురుపాం : సోమవారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, జిల్లా కలెక్టర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లో కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుమ్మలక్ష్మీపురం షాప్ నంబర్ 10- బొత్తాడ రవిబాబు, షాప్ నంబర్ 11 తోయక దామోదర్, జియ్యమ్మవలస షాప్ నంబర్ 12- తానా శ్రీనివాస్ ,షాప్ నంబర్13- కాళ్ళ రవికుమార్ కురుపాం షాప్ నంబర్16-వారణాసి కృష్ణమూర్తి ,షాప్ నంబర్ 17 యడ్ల పోలినాయుడు విజేతలుగా నిలిచారు. అక్టోబర్16 నుండి కొత్త మద్యం దుకాణాలు తెరచి వ్యాపారం చేయనున్నారు.

సాలూరు : సాలూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న 13 షాపులకు 355 దరఖాస్తులు నమోదయ్యాయి.లాటరీ ప్రాతిపదికన షాపుల కేటాయింపు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగింది.మద్యం దుకాణాల లాటరీలో మక్కువ మండలంలో 18,19,20 సీరియల్ నంబర్ గల షాపులు బదియాడ సతీష్ కుమార్, ఇజ్జిపర్తు సంతోష్ కుమార్,పెంట మహేశ్వర రావులు కేటాయించారు. పాచిపెంట మండలంలో 21,22,23 సీరియల్ నంబర్ దుకాణాలు నెమలిపురి ధనలక్ష్మి, మజ్జి జయలక్ష్మి, దత్తి పైడిపినాయుడు లకు లాటరీలో మద్యం దుకాణాలు వరించాయి. సాలూరు రూరల్ లో 38,39 నంబర్ గల దుకాణాలు వ్యప్రల సుదర్శనరావు,దొంక కరుణ లకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 40,41,42,43,44 నంబర్ గల దుకాణాలు గేదెల రామకృష్ణ, పూసర్ల శ్రీలక్ష్మి,పొల్నారు అఖిలేష్ కుమార్, రవ్వ త్రినాథ్, వారాడ కామరాజులకు వరించాయి.

గంజాయి రవాణాకు అడ్డుకట్ట ఎస్సై

విశాలాంధ్ర-గంగవరం : గంజాయి రవాణాలను నిరోధించేందుకు ఏజెన్సీ ప్రాంతం నుండి గంగవరం మీదుగా మైదాన ప్రాంతాల వైపు వెళుతున్న వాహనాల తనిఖీ చేస్తున్నామని ఎస్‌ఐ రఘునాథ్ తెలిపారు. సోమవారం సాయంత్రం మమ్మరంగా వాహనాల తనిఖీని నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి గంజాయి రవాణాలను అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌ఐ రజాక్, శ్రీను, కొండ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి శ్రావణ్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకను గుంటసీమలో ఆ పార్టీ మండల నాయకుడు ఎస్ జర్సన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

విశాలాంధ్ర-ఎటపాక : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన ఎటపాక మండలం గన్నవరం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా వేలేరు పాడు మండలం , రుద్రం కోట గ్రామానికి చెందిన గాడె అనిల్ (37)వ్యక్తి రేఖ్యా కూనవరం నుండి భద్రాచలం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గన్నవరం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడి కక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును ఎటపాక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

గ్రామపంచాయతీ ప్రతినిధులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-అనంతగిరి : పంచాయతీ పరిధిలో గల ఎన్నికైన గ్రామప్రతినిధులకు ఈనెల 15 నుండి 18 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అనంతగిరి ఎంపీడీవో ఎ వి వి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు తెలిపిన వివరాలు ప్రకారం పంచాయతీలో ఎన్నికైన పతి పంచాయతీకి ఒక వయసు ప్రెసిడెంట్ ఇద్దరు మెంబర్లకు ప్రజాప్రతినిధులు అందరికీ షెడ్యూల్ ప్రకారం పంచాయతీ వారిగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 24-25 ఆర్థిక సంవత్సరం లో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలకు ఏ విధమైన ప్రణాళికలో రచించాలో ఈ తరగతుల తాలూకు ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ శిక్షణ తరగతులకు హాజరు కావాలని కుమార్ తెలిపారు. అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

నూతన శ్రేణి అగరుబత్తి 'ఫ్యూజన్'ను విడుదల చేసిన ఐటిసి మంగళదీప్

విశాలాంధ్ర-పాడేరు : ప్రముఖ అగరుబత్తి బ్రాండ్‌లో ఒకటైన ఐటిసి మంగళదీప్ తమ తాజా శ్రేణి అగరుబత్తి మంగళదీప్ ఫ్యూజన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ %౬% అగరుబత్తి వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ మాట్లాడుతూ క్లాసిక్, ఆధునిక పరిమళాల యొక్క వినూత్న మిశ్రమమైన ఈ అగరుబత్తి , తమ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచడం లక్ష్యంగా చేసుకుందన్నారు. ఆధునికతను స్వీకరించినప్పటికీ తమ ఆధ్యాత్మిక అభ్యాసాలను ఆసుసరించాలని కోరుకునే వారి కోసం మంగళదీప్ ఫ్యూజన్ రూపొందించబడింద న్నారు. ఈ వినూత్న ఉత్పత్తి శ్రేణి భారతీయ గృహాలలో సాంప్రదాయకంగా ఉపయోగించే సహజ పదార్థాలు సువాసనలను జాగ్రత్తగా ఎంపిక చేసి రూపుదిద్దబడిందన్నారు.

చెరకు కర్మాగార కార్మిక యూనియన్ నేత శ్రీనివాసరావు మృతి

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలో గల చెరకు కర్మాగారంలో కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించిన చెలికాని శ్రీనివాసరావు(72) ఆదివారం రాత్రి బొబ్బిలిలో మృతిచెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. చాలా మంచివ్యక్తిగా పేరుతెచ్చుకున్న శ్రీనివాసరావు అప్పయ్యపేట, లచ్చయ్య పేట చెరకు కర్మాగారాల్లో శ్రీరామ షుగర్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా కార్మికుల అభివృద్ధికి , వారి అభివృద్ధికోసయం చేసిన విశిష్టసేవలు అందించారు.నిస్వార్ధం కలిగిన వ్యక్తిగా ఆయనకు పేరుంది. ఆయన మృతి పట్ల శ్రీరామ షుగర్ మిల్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు చెలికాని వెంకట గోపాలకృష్ణ, సీతానగరం ప్రాంతంకు ప్రముఖులు,ఎస్ సి ఎస్ కార్మిక కార్మికులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం సీతానగరంలో ఆయనకు అంత్య క్రియలు నిర్వహించారు.

చినబజారు కూడలిలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు

పట్టణ పౌర సంఘం

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు పట్టణంలో ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న చినబజారు కూడలిలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ పట్టణ పౌరసంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ సంక్షేమ సంఘం కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న చినబజార్ జంక్షన్‌లో వివిధరకాల దుకాణాలు ఉన్నాయన్నారు.అంతేకాకుండా చినబజారు సమీపంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం మరియు చర్చ్ కూడా ఉందని ఆ ఆలయానికి అనునిత్యం అధిక సంఖ్యలో మహిళలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. పట్టణంలో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాలన్నా ఈ మార్గం గుండానే వెళ్లవలసుంటారని అటువంటి జంక్షన్‌లో వైన్‌షాపు ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులకు,మహిళలకు రక్షణ కరువవుతుందని, యువత చెడుమార్గం పట్టే అవకాశం ఉందని ఆక్షేపించారు.చుట్టూ నివాసగృహాలు ఉండటంతో సమస్యలు తలెత్తే అవకాశం అధికంగా ఉంటున్నారు. తక్షణమే మద్యం దుకాణం ఏర్పాటు ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి స్థానిక తహశీల్దార్, ఎక్సైజ్, పట్టణ పోలీసులకు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో స్థానిక చినబజార్ వ్యాపారుల తెలగంశెట్టి విశ్వనాథం, మాదేటి వెంకటరావు, మండ శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

అమెజాన్ పే యూపీఐ వినియోగం... రికార్డ్ స్థాయిలో 16 శాతం పైకిపైకి పెరుగుదల

విశాలాంధ్ర-పాడేరు : అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా, అమెజాన్ పే యూపీఐ షాపింగ్ కార్యక్రమంలోని మొదటి 48 గంటల సమయంలో సాటిలేని అభివృద్ధిని అనుభవించింది. రికార్డ్ స్థాయిలో 16 శాతం ఇయర్ ఆన్ఇయర్ వినియోగం పెరిగింది. ఈసందర్భాన్ని వినియోగించి, పండగల సమయంలో మరింత గొప్ప విలువను అందించడానికి, అమెజాన్ పే అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024లో భాగంగా ప్రత్యేకమైన 'బంపర్ రివార్డ్స్' ప్రోగ్రాంను విడుదల చేసింది. ఈ ఉత్తేజభరితమైన చొరవ అమెజాన్ దాట్ ఇన్ లో ఆఫ్ లైన్ లో రెండిటిలో అమెజాన్ పే యూపీఐ ద్వారా లావాదేవీలు పూర్తి చేయడం ద్వారా కస్టమర్లు రూ.10,000 వరకు విలువైన బహుమతులు సంపాదించడానికి అనుమతినిచ్చింది. కస్టమర్లు బిల్లు చెల్లింపులు, టికెట్ బుకింగ్స్, స్కాన్ & పే మరియు అమెజాన్ పే యుపిఐని ఉపయోగించారు.

ఘనంగా మాజీ మంత్రి కిడారి జన్మదిన వేడుక

విశాలాంధ్ర-అనంతగిరి : మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు అంటి పాడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఒక దశ చిరాయలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ అప్పారావు, ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఆనందరావు, కార్యదర్శి సభ్యుడు జోగులు, ఉప సర్పంచ్ నరేంద్ర, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, శివ ,దొన్ను, లక్ష్మణరావు, దయానిధి తదితరులు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా మండలంలోని ప్రధాన కూడలిలో విస్తృత తనిఖీలు చేపడుతున్నామని స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపారు. మండలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన రహదారుల్లోని కల్వర్టులు, వంతెనల్లో బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తోడ్పాటునిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిడిఏ స్వతంత్రత కాపాడాలని కోరుతూ ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత పార్వతీపురం ఐటిడిఎ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఇది ఏమాత్రం సహించేది లేదని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ హెచ్చరించారు. ఈమేరకు చలో ఐటిడిఏ పేరుతో ఐటిడిఎ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఐటిడిఏకు రెగ్యులర్ పిఓ, డిడి లేకపోతే పాలన ఎలా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమం కోసం ఐటిడిఏకు వచ్చే డబ్బులు గిరిజన సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల మెరిట్ స్కాలర్షిప్ మెస్ చార్జీలను పాలకులు పట్టాన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో హామీ, మొదటి సంతకం ఏమయ్యిందని గిరిజన సంక్షేమం మంత్రిని ప్రశ్నించారు. ఐటిడిఏ స్వతంత్రతను కాపాడాలని, పాలక వర్గం సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సమస్యలు చర్చించాలని డిమాండ్ చేశారు. పిఓ ఆధ్వర్యంలో గిరిజన స్పందన ఏర్పాటు చేయాలని కోరారు. వైటిసి, గిరిజన గర్భిణీ స్త్రీలు వసతి గృహం సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఐటిడిఏ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కుక్, కమాటీ, వాచ్ మెన్ తదితర ఖాళీ పోస్టులు గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని, గిరిజన డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గంగరాజు, ప్రభాకర్, సీతారాం వెల్లాల, బంగార్రాజు, భాస్కరరావు, నాగార్జున, ముత్యాలు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కారవేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రుల వేధింపులు, భర్తఅత్తింటి వేధింపులు, భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదిదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణచేసి ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు తీసుకొని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. మొత్తం ఫిర్యాదులను అందాయన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎస్పీతో పాటు డి.సి.ఆర్.బి. సిఐ ఎర్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన తోటపల్లి దేవస్థానం అభివృద్ధి సేవా ట్రస్ట్

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్‌ను తోటపల్లి డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తోటపల్లిలో పునర్నిర్మాణం చేసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టా కార్యక్రమం ఫిబ్రవరి 5,6,7,8 తేదీలలో వైష్ణవ పీఠాధిపతి ఆధ్వర్యంలో జరుగుతుందని, ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న తిరుపతిగా పేరుతెచ్చుకున్న తోటపల్లి పునర్నిర్మాణానికి అందరు కలిసి కృషి చేద్దామని తెలిపారు. త్వరలో దేవాదాయ శాఖతో పాటు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి,పూర్వ వైభవానికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.టీ.డీ.ఎస్. టీ.సభ్యులు, దేవస్థానం అర్చకులు, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.